జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 1 | మే | 2025 ◆ పేజీలు : 5

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు
- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**చర్ల, ఏప్రిల్ 30: (ప్రజా జ్యోతి ):** పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు తెలిపారు. చర్ల మండలంలోని రైతు వేదిక భవనంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మండలానికి చెందిన 51 మంది కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ లబ్ధిదారులకు

మిగతా 2 లో...



# పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- విద్యా కార్యక్రమాల అమలుపై కీలక ఆదేశాలు
- రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 30 , (ప్రజాజ్యోతి)** హైదరాబాదు నుంచి విద్యా శాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తో కలిసి రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా అన్ని జిల్లాల కలెక్టర్లతో 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే విద్య వారోత్సవాలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా కార్యక్రమాల అమలు, తదితర అంశాలపై గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి మాట్లాడుతూ.. 2026-2027 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 2700 ప్రభుత్వ పాఠశాలలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్, మరుగుదొడ్లు,

మిగతా 2 లో...

# మే 3 హిందూ సమ్మేళనం విజయవంతానికి భారీగా తరలిరండి

## హిందూ సమ్మేళనం ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి ,** భద్రాచలం జూనియర్ కళాశాల మైదానంలో మే 3 ఆదివారం సాయంత్రం జరగనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి భద్రాచలం, సారపాక, దుమ్ముగూడెం పరిసర ప్రాంత ప్రజలు ప్రాంతాల నుండి హిందూ బంధువులు అశేష సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం భద్రాచలం పట్టణంలోని తెలంగాణ టూరిజం హోటల్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో హిందూ సమ్మేళనం ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ గడప లోపల కులం గడప దాటితే మనమంతా హిందువులం అనే నినాదంతో ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజంలో ఉన్న భేదాలను పక్కన పెట్టి, ఐక్యంగా నిలబడే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేర్చడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామాల నుంచి

మిగతా 2 లో...

# మావోయిస్టుల డంప్ స్వాధీనం



**చర్ల, ఏప్రిల్ 30: (ప్రజా జ్యోతి ):** ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భద్రతా దళాలు ఒక పెద్ద విజయాన్ని సాధించాయి. సంయుక్త గాలింపు చర్యలో భాగంగా, అటవీ పర్వత ప్రాంతం నుండి భారీగా పేలుడు పదార్థాలు నక్సలైట్ సామగ్రిని స్వాధీనం చేసుకుని మావోయిస్టుల కుట్రను భగ్నం చేశారు.పోలీసుల వివరాల ప్రకారం 2026 ఏప్రిల్ 27-28 తేదీలలో, అమబేడ, కోరార్, కంకేర్ తడోకి

మిగతా 2 లో...

# ఏసీబీ వలలో ఫారెస్ట్ బీట్ అధికారి

- రైతు నుంచి రూ.10 వేల లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు



**గుండాల, మార్చి 30 (ప్రజా జ్యోతి):** పోడు భూమి వ్యవహారంలో రైతు నుంచి లంచం తీసుకుంటూ ఫారెస్ట్ బీట్ అధికారి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కిన ఘటన గుండాల మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని నడిమిగూడెం బీట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న బానోత్ నరేష్‌కు ఇటీవల సాయన్నపల్లి బీట్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.సాయన్నపల్లి పంచాయతీ పరిధిలోని ఓ రైతు పోడు భూమిని సాగు చేసుకుంటుండగా, ఇటీవల ఆ భూమిలో కొంత భాగాన్ని అటవీశాఖ అధికారులు టచ్ చేశారు. మిగిలిన భూమిలో సాగు కొనసాగించాలంటే రూ.15 వేల లంచం ఇవ్వాలని బీట్ అధికారి బానోత్ నరేష్ రైతును డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.ఫిర్యాదు మేరకు ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో అధికారులు పథకం ప్రకారం దాడి నిర్వహించారు. గురువారం గుండాల మండల కేంద్రంలోని ఫారెస్ట్ కార్యాలయంలో రైతు నుంచి రూ.10 వేల లంచం స్వీకరిస్తుండగా బీట్ అధికారి నరేష్‌ను

మిగతా 2 లో...

## మావోయిస్టుల డంప్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి...)

పోలీస్ స్టేషన్ల పరిధిలోని బదేదోస, మన్‌కోట్, ఉప్పర్‌కోట్‌గావ్ జీవలమారి అడవులలో డి.ఆర్.జి., జిల్లా పోలీస్ దళం, బి.ఎస్.ఎఫ్. బి.డి.ఎస్. బృందం సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి ఆపరేషన్ సమయంలో, 7 ప్రెషర్ కుక్కర్ ఐఈడీలు (ఒక్కొక్కటి సుమారు 5 కిలోల బరువు), 2 పైప్ బాంబులు, కోడెక్స్ వైర్, యూనిఫాం దుస్తులు విద్యుత్ వైరింగ్‌తో సహా భారీ పరిమాణంలో సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. బీడీఎస్ బృందం అక్కడికక్కడే అన్ని పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేసి, సురక్షితంగా ధ్వంసం చేసింది. ఈ మొత్తం ఆపరేషన్‌ను సీనియర్ అధికారుల (బీఎస్ఎఫ్ డీఆర్జీ ఆపరేషన్స్) మార్గదర్శకత్వంలో నిర్వహించారు. శాంతిభద్రతలను కాపాడేందుకు ఆ ప్రాంతంలో నక్సల్ వ్యతిరేక ఆపరేషన్లు కొనసాగుతాయని పోలీసుల అధికారులు అన్నారు .నక్సల్ సంస్థలతో సంబంధం ఉన్నవారు లొంగిపోయి ప్రభుత్వం వారికీ అందిస్తున్న విధానాన్ని సద్వినియోగం చేసుకొని తిరిగి జనజీవన స్రవంతి లోకి వచ్చి మెరుగైన జీవితాన్ని గడపాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ బుచ్చి బాబు, తహసీల్దార్, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మే 3 హిందూ సమ్మేళనం విజయవంతానికి భారీగా తరలిరండి

(మొదటి పేజీ తరువాయి...)

పట్టణాల వరకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఈ సమ్మేళనం చారిత్రాత్మకంగా నిలవాలని ఆకాంక్షించారు. అలానే చిన్న అరుణాచలం వ్యవస్థాపకులు శివనాగస్వామి మాట్లాడుతూ హిందూ సమాజంలో ఐక్యతను పెంపొందించడం, ధార్మిక సాంస్కృతిక విలువలను రక్షించడం ఈ సమ్మేళనం ముఖ్య ఉద్దేశమని వివరించారు. భిన్నతలు ఉన్నా మనమంతా ఒకటే అన్న భావనతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మహా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం భద్రాచలం నగర ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.వి.సుబ్రహ్మణ్యం, కోశాధికారి నాగభూషణ శాస్త్రి, కుంజా సంతోష్, గోపి కిషోర్, ఎ. శ్రీనివాస రెడ్డి, సిద్ధార్థ, సంజయ్ పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో ఫారెస్ట్ బీట్ అధికారి



(మొదటి పేజీ తరువాయి...)

రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆయనను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ మాట్లాడుతూ, మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా అవినీతి నిరోధక శాఖపై ప్రజల్లో అవగాహన పెరుగుతోందని తెలిపారు. ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయడం అభినందనీయమన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి, రెండు రోజుల వ్యవధిలోనే పూర్తి వివరాలు సేకరించి ఉచ్చుపన్ని అధికారిని పట్టుకున్నామని వెల్లడించారు.ప్రభుత్వ అధికారులు ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత కలిగి ఉంటారని, లంచం తీసుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ అధికారులను సంప్రదించాలని, ఫిర్యాదు దారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి...)

తదితర సౌకర్యం లేని పాఠశాలలలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటర్, పదో తరగతిలో ఫెయిల్ అయిన ప్రభుత్వ విద్యా సంస్థల విద్యార్థులకు అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యా శాఖ ఆధ్వర్యంలో మే 11వ తేదీ నుంచి వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులతో శంకుస్థాపనలు చేయించాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను, ప్రజా ప్రతినిధులను, అధికారులను భాగస్వాములు చేస్తూ విద్యా శిబిరాలు, వర్క్ షాప్‌లు, బడిబాట, తదితర కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. విద్యా వారోత్సవాల కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యుత్, తాగునీటి కొరత ఉన్న పాఠశాలల్లో (యూడైస్) పోర్టల్ ప్రకారం తక్షణమే పనులు పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పోర్టల్ లో నివేదికలను సరిగా నమోదు చేయాలన్నారు. కేజీబీవీలలో పది, ఇంటర్ సప్లిమెంటరీ విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులయ్యేలా రెమెడియల్ కోచింగ్ నిర్వహించాలన్నారు. విద్యార్థుల కోసం వేసవి క్యాంపులు నిర్వహించి, సప్లిమెంటరీ కోచింగ్ ఇవ్వాలన్నారు. అనంతరం విద్యా శాఖ సంచాలకులు మాట్లాడుతూ.. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి 16 వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో సర్పంచులు, వార్డు సభ్యులు, పాఠశాల విద్య కమిటీలతో వర్క్‌షాప్ నిర్వహించాలన్నారు. బడిబాట అండ్ పిటిఎం ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ కింద విద్యార్థుల నమోదుకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బడి బాటపై ర్యాలీలు చేపట్టి, అవగాహన పెంపొందించాలన్నారు. డ్రాపౌట్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, తిరిగి బడిలో చేర్పించాలన్నారు.జిల్లాలో పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి, ముఖ్యంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ 1వ, 2వ సంవత్సరం డ్రాపౌట్ విద్యార్థులను తిరిగి బడిలో చేర్పించడానికి జిల్లా విద్యా శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. బాలబాలికల భద్రత, సాంస్కృతిక కార్యక్రమాలు, చేతి కళలు వంటి కార్యక్రమాలను నిర్వహించి, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించాలన్నారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బి. నాగలక్ష్మి , విద్యాశాఖ జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, ఏ సి జి ఈ , ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న... చల్లని ప్రమాదం?

- అపరిశుభ్రనీటితో తయారైన ఐస్ తోనే జ్యూస్ తయారీ?
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రెడీమేడ్ జ్యూస్ పాయింట్లు!
- నాణ్యతా ప్రమాణాలు హుష్ కాకి
- కొరవడిన ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ?

**వేసవికాలం వచ్చిందంటే చాలు చల్లని జ్యూస్ పాయింట్ల వద్ద ప్రజలు బారులు తిరుతారు. భానుడి ప్రతాపం నుంచి ఉపశమనం పొందేందుకు చల్లగా ఉండే ఇష్టమైన జ్యూస్ ను తాగుతూ తాత్కాలికంగా సేద తిరుతుంటారు. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటూ ఫ్రూట్ జ్యూస్ తయారీని ఇస్తానుసారంగా చేస్తూ నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారు. వేసవి వచ్చిందంటే చాలు పట్టణంతో పాటు గ్రామాల్లో జ్యూస్ పాయింట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తూ ప్రజల ఆరోగ్యాన్ని జ్యూస్ రూపంలో క్షినింపచేస్తూ ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్నారనేది వాస్తవం. సహజంగా లభించే పండ్ల పేర్లతో ప్రచారం చేస్తూ వారి ఫ్లేవర్లతో తయారయ్యే ఫ్రూట్ జ్యూస్ లను తయారుచేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యవహారంపై "ప్రజాజ్యోతి" ప్రత్యేక కథనం...**

**● ఇల్లందు, ప్రజాజ్యోతి**

ముందుగా ఫ్రూట్ జ్యూస్ ను చల్లగా ఉండేందుకు వినియోగించే ఐస్ అపరిశుభ్ర నీటితో తయారు చేస్తున్నారు. సాధారణంగా తాగు నీటిని తాగే సమయంలో రూ.2 వెచ్చించి మనం మినరల్ వాటర్ నే తాగుతున్నాము. కానీ అపరిశుభ్ర నీటితో తయారైన ఐస్ ను ఉపయోగించి తయారుచేసిన జ్యూస్ ను తాగేస్తుండడంతో అనేక రోగాలు రావచ్చు. ఇక ఫ్రూట్ జ్యూస్ లు తియ్యగా, రుచిగా ఉండేందుకు వినియోగించే చాక్రీన్, ఎసెన్స్ వంటివి కాలం చెల్లినవి కావ డం, నాణ్యత లేకపోవడం విశేషం. అంతేకాదు ఫ్రూట్ సలాడ్ పేరుతో విక్రయిస్తున్న జ్యూస్ లలో వినియోగించే పండ్లు కాలం చెల్లినవే. జ్యూస్ మరింత టేస్ట్ గా ఉండేందుకు ఫ్రూట్ జ్యూస్ లకు సంబంధించిన ఫ్లేవర్స్ రూపంలోని ప్రమాదకర రసాయనాలను వినియోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.



ఇటీవల కొన్ని ప్రముఖ శీతల పానీయాల తయారీల్లోనూ నాణ్యతా ప్రమాణాలను పాటించడం లేదనే విషయాన్ని ప్రచార మాధ్యమాల ద్వారా తెలుసు కున్న మనం సహజంగా తయారు చేస్తున్నారనుకుంటున్న జ్యూస్ లు చల్లగా ప్రజల ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే అవకాశం లేకపోలేదు. ఇకపోతే ఈ తంతు మొత్తాన్ని అరికట్టాల్సిన సంబంధిత ఆహార భద్రతా అధికారులు వీటిపై కన్నేసిన పాపాన పోలేదనేది సత్యం. ఫ్రూట్ జ్యూస్ తయారీల పేరుతో ప్రజల ప్రాణాలను హరించే విధంగా తయారీదారుల వ్యవహారం 3 జ్యూస్ లు... 6 ఫ్రూట్ సలాడ్ లుగా కొనసాగుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పొచ్చు. చిన్న పిల్లల నుండి పెద్ద వాళ్ళ వరకూ ఇష్టంగా తినే పుల్ల ఐస్ క్రీమ్ ల నుండి కప్పు ఐస్ క్రీమ్ ల తయారు సైతం ఈ అపరిశుభ్ర నీటి తోనే తయారు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఐస్ క్రీమ్ తయారికి వినియోగించే రసాయనాలు, ఎసెన్స్, చాక్రిన్ వంటి పదార్థాలలో నాణ్యతను పాటించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఐస్ క్రీమ్ తయారీ కేంద్రాల్లో వినియోగించే నీటిని, పదార్థాలను ఆహార భద్రత అధికా రులు తనిఖీలు చేయడం లేదనేది తేటతెల్లమవుతుంది. ఇప్పటికైనా ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఐస్ క్రీమ్, ఫ్రూట్ జ్యూస్ తయారీలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో ఇన్ ఫెక్షన్ తో ప్రజా ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడే అవకాశం లేకపోలేదు. ఇంత జరుగుతున్నా కానీ సంబందిత ఫుడ్ సేఫ్టీ అధికారులు జ్యూస్ స్టాల్స్ తో పాటు ఇష్టనుసారంగా నాణ్యత ప్రమాణాలు పాటించని రెస్టారెంట్ లపై తనిఖీలు చేయకపోవడం వెనుక మామూళ్లు అందుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మామూళ్ల మత్తును వదిలి ప్రజల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహించి ఇలా ప్రజలను రోగాల పాలు చేసే జ్యూస్ స్టాల్స్, రెస్టారెంట్ లపై తనిఖీలు నిర్వహించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.





# కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సొసైటీ సభ్యులు ధర్నా

- చీమలపాడు, ఆర కొత్తగూడెం ఇసుక ర్యాంపు సమస్యల్ని పరిష్కరించాలి
- పాత కమిటీకి హైకోర్టు ఇచ్చిన హార్డర్ ని రద్దు చేయాలి




**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 30,(ప్రజా జ్యోతి)** చీమలపాడు ఆర్ కొత్తగూడెం ఇసుక ర్యాంపు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కెచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ చీమలపాడు , ఆర్ కొత్తగూడెం ఇసుక ర్యాంపు సమస్యలను పరిష్కరించడంతోపాటు పాత కమిటీకి హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ ను రద్దు చేయాలని, అదే విధంగా నూతనంగా ఎన్నుకున్న కమిటీలకు అనుమతి ఇవ్వాలని , ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరి , రేసింగ్ కాంట్రాక్టర్లకు అనుకూలంగా ఉండే పద్ధతిని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చీమలపాడు ఆర కొత్తగూడెం ఇసుక సొసైటీ కమిటీలు గడువు ముగుయడంతో మహాజనసభల ద్వారా నూతన కమిటీ ఎన్నిక ఉన్నప్పుడు, ఎన్నిక అధికారుల సమక్షంలో జరిగినప్పటికీ ఉన్నత అధికారులు ఈ ర్యాంపుల విషయంలో కాలయాపన చేస్తూ సొసైటీ సభ్యుల మధ్య గొడవలకు కారణమయ్యారని ఆయన విమర్శించారు. ఈ కాలయాపన ఆధారం చేసుకుని పాత కంపెనీ వారు కోర్టుని తప్పు దోవ పట్టించి ఇసుక ఆన్లైన్ పెట్టే కోర్టు ద్వారా ఆర్డర్ ని తెచ్చుకున్నారని ఆయన అన్నారు. ఇది ఇసుక నిబంధనలకు, పీసా చట్టానికి విరుద్ధమైన విషయమని ఆరోపించారు. వాస్తవానికి ఈ సమస్య అధికారులు సకాలంలో స్పందించి ఉంటే ఇంతకాలం ఆగాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమార్కులతో జోడి కాకుండా వారి బాధ్యతలను వారు నెరవేస్తూ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో ఆ తర్వాత జరిగే పరిణామాలకు అ ధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే ఆరు కొత్తగూడెం లాంటి ఇసుక సొసైటీలో ఇరు వర్గాల మధ్య ఘర్షణలు జరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్ ) మాస్ లైన్ పార్టీ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, జిల్లా సెక్రటేరియట్ సభ్యులు జాటోత్ కృష్ణ, కల్లూరు కిషోర్, వెంకటేశ్వర్లు, సాయన్న, మునిగేలా శివ ప్రశాంత్, చర్ల మండలం పార్టీ మండల కార్యదర్శి పాలెం చుక్క య్య, శ్రీ సిర్రాజు సొసైటీ అధ్యక్షురాలు ఇర్పా సామ్రాజ్యం, ఆర కొత్తగూడెం సొ సైటీ అధ్యక్షురాలు అశ్విని, సుజాత, నా గమణి, నాగలక్ష్మి ,స్వప్న, పార్వతి, శాంత కుమారి,సరిత ,సత్యవతి, చిట్టె మ్మ, సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు

## మహిళల చట్టాలపై అవగాహన సదస్సు




**చర్ల, ఏప్రిల్ 30: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా ఉద్యోగులు, గ్రామ మహిళల కోసం 99 ప్రగతి ప్రణాళికలో భాగంగా చర్ల ఐసీడీఎస్ కార్యాలయంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించార.ఈ సందర్భగా చర్ల ఎస్ఐ నర్సిరెడ్డి మహిళలకు సంబంధించిన చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించారు. మహిళల హక్కులు, భద్రత, చట్టపరమైన రక్షణ అంశాలపై వివరంగా తెలియజేశారు.మహిళలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా తమ హక్కులను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల ఎస్ ఐ నర్సిరెడ్డి ,సూపర్వైజర్లు టి. ఆదిలక్ష్మి, బి. స్వరూపరాణి , ఐసిడిఎస్ టీచర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మేడేను ఘనంగా నిర్వహించండి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు




**చర్ల, ఏప్రిల్ 30: (ప్రజా జ్యోతి ):** మే 1న జరుపుకునే మేడేను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.గురువారం చర్లలోని సిపిఐ మండల కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 141వ మేడే ఉత్సవాలను కార్మిక వార్డులు కార్యాలయాల్లో విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.1881లో అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులు చేసిన త్యాగాల ఫలితంగా 8 గంటల పని విధానం సాధ్యమైందని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను దెబ్బతీస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి పని గంటలను పెంచుతున్నదని విమర్శించారు.కార్మికుల హక్కులను కాపాడేందుకు అన్ని సంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని, లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్మిక సంఘాలను విభజించే ప్రయత్నాలను అరికట్టి హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శులు, నాయకులు కోటి, ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, నరసింహారావు, రవణ, పోతయ్య, గాంధీ, శ్రీను, కన్నయ్య, సూర్య, నాగరాజు, రాజారావు, నాగేశ్వరరావు, భద్రం నారాయణ, అన్నపూర్ణ, రామారావు, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, మాల్యాద్రి, తిరుపతిరావు, రవి, ఏకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా విద్యార్థుల ఘన విజయంపై హర్షం

- (టీపీటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ.రాంబాబు



**ఆళ్ళపల్లి. ఏప్రిల్30. ప్రజాజ్యోతి** 2026 పదవ తరగతి ఫలితాల్లో మండల పరిధిలోని విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. కష్టపడి చదివి విజయం సాధించిన విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, గురువులకు పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం పట్టుదలతో చదివి కార్పొరేట్ స్థాయికి తగ్గకుండా ఫలితాలు సాధించడం విశేషం.గురువుల కృషి.. తల్లిదండ్రుల ప్రోత్సాహంఈ విజయానికి పునాది ఉపాధ్యాయుల నిరంతర కృషి తల్లిదండ్రుల అండదండలే అని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ.రాంబాబు కొనియాడారు. విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికితీసి, వారిని సరైన మార్గంలో నడిపించిన గురువుల కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఈ ఫలితాలు నిరూపించాయి.అపజయమే విజయానికి తొలిమెట్టుమంచి మార్కులు సాధించిన వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూనే, తక్కువ మార్కులు వచ్చిన వారు లేదా వెనుకబడిన వారు నిరుత్సాహపడకూడదని ఆయన సూచించారు. "ఒక్క ఫలితం మీ భవిష్యత్తును నిర్ణయించదు. మరింత శ్రమించి ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అని విద్యార్థులకు ధైర్యం చెప్పారు.పదవ తరగతి విజయం అనేది కేవలం ఒక ఆరంభం మాత్రమేనని, ఉన్నత విద్యలో కూడా విద్యార్థులు ఇదే ఉత్సాహంతో రాణించి గొప్ప విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. మండలంలోని ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకుం టూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పశువుల సంతకు స్థలం కేటాయించాలి

- ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరపరాజు దొర



**చర్ల, ఏప్రిల్ 30: (ప్రజా జ్యోతి ):** చర్ల ఏజెన్సీలో ఆదివాసీ యువతకు ఉపాధి కల్పించే పశువుల సంతను రూపుమాపేందుకు ప్రయత్నిస్తున్న వారిని తక్షణమే అరికట్టాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరపరాజు దొర డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు.చర్ల మండలంలో మరే ఇతర సమస్యలు లేనట్లుగా కొందరు వ్యక్తులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి పశువుల సంతపై ఆధారంలేని ఆరోపణలు చేస్తూ దానిని అక్రమ వ్యాపారంగా చిత్రీకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అలాంటి వారిపై పంచాయతీ అధికారులు ఎందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.పశువుల సంత బహిరంగ వేలం నిర్వహణపై ఆసక్తి చూపుతున్న జిల్లా పంచాయతీ అధికారులు, సంతపై వస్తున్న ఆరోపణల విషయంలో కూడా అదే స్థాయిలో స్పందించాలని కోరారు. ఖమ్మం, బంజర, కొమ్మాల వంటి ప్రాంతాల్లో కూడా పశువుల సంతలు నిర్వహిస్తున్నప్పటికీ వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు.చర్ల ప్రాంతం ఏజెన్సీ కావడం, అక్కడ అమాయక ఆదివాసీలు నివసించడం వల్లే సంతను నిలిపివేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. పశువుల సంతను అక్రమంగా చూపించే వ్యక్తులపై ఇంటిలిజెన్స్ అధికారులు నిఘా పెట్టాలని సూచించారు.పశువుల సంత నిర్వహణకు అవసరమైన స్థలం ఇతర సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలని ఈ విషయమై త్వరలోనే జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారులకు ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక బృందం వినతి పత్రాలు సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు.

## కామల్ల సుందర్ కు ఆనందో బ్రహ్మా స్వర్ణ నంది పురస్కారం



**ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:** ఇల్లందు పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కవి, గాయకుడు కామల్ల సుందర్ కు ఆనందో బ్రహ్మ స్వర్ణ నంది పురస్కారానికి ఎంపికయ్యారు. మొగిలి అండ్ ఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో ఈనెల మూడున హైదరాబాదులోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో మాజీ మంత్రి, సినీ హాస్యనటుడు బాబు మోహన్ చేతుల మీదుగా ఆనందో బ్రహ్మ స్వర్ణ నంది పురస్కారం అనుకోనున్నారు. ఆనందో బ్రహ్మ స్వర్ణనంది పురస్కారానికి ఎంపికైన తామల్ల సుందర్ కు పట్టణ పుర ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# చలివేంద్రాలు ప్రారంభం

- ప్రారంభించిన సీఐ తిరుపతి, ఎంపీడీవో బాలరాజు

**గుండాల మార్చి 30 ప్రజా జ్యోతి** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రెండు చోట్ల చలివేంద్రాలను ప్రారంభించారు గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెంటర్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీపతి తిరుపతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాలరాజు లు ప్రారంభించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు సూచనలతో మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చి పోతుంటారని ప్రజల ధార్తిని తీర్చేందుకు వేసవి దృశ్య చలివేంద్రాలను ఏర్పాటు చేశామని ప్రజలు చలివేంద్రాల ద్వారా దాహార్తిని తీర్చుకోవాలన్నారు.



వేసవికాలంలో ప్రజలు దహర్తి తీర్చుకునేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత : సీఐ తిరుపతి



**గుండాల మార్చి 30. ప్రజా జ్యోతి** మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గుండాల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీపతి తిరుపతి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఉపాధి హామీ పథకం కూలీలతో మాట్లాడారు. మహిళలను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అన్నారు. సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఆన్లైన్ మోసాల పై మహిళల అవగాహన కల్పించారు మహిళల చట్టాలు హక్కుల గురించి వివరించారు నేరాలపై జాగ్రత్తగా ఉండాలని కోరారు.

## నేడు నరసింహస్వామి వారి కల్యాణం

- ఘనంగా ధ్వజారోహణం నిర్వహణ
- మహిళలకు గరుఢ ప్రసాదం పంపిణీ



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 30, ప్రజజ్యోతి** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు స్వామి వారికి కల్యాణం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ట, ఎదుర్కోలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్వజారోహణం నిర్వహించే సమయంలో గరుఢ ప్రసాదంను మహిళలకు పంపిణీ చేశారు. బుధవారం ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు మే 4 వరకు జరగనున్నాయి. నేడు కల్యాణం, వేద ఆశీర్వచనం, శనివారం జల విహారం, దొంగల దోపు, ఆదివారం చక్రతీర్ధం, సోమవారం ధ్వజాఅవరోహణం, ద్వాదశ ప్రదిక్షణలతో ఉత్సవాలు ముగియనున్నాయి.

## బీఆర్ఎస్ నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయాలి

- బీఆర్ఎస్ నాయకులు కావూరి గోపి

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 30, ప్రజజ్యోతి** దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో నేడు జరిగే బీఆర్ఎస్ నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు, భద్రాచలం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కావూరి గోపి అన్నారు. భద్రాచలంలో గురువారం జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం మండలంలో ఉన్నటువంటి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖలో ఈ సమావేశంలో పాల్గొనాలని తెలిపారు. నేడు అభయాంజనేయ స్వామి పార్కు వద్ద నుండి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందని కార్యకర్తలు బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు రేపాక పూర్ణచంద్రరావు, సునీల్ పాల్గొన్నారు.



# చర్ల సీహెచ్‌సీకి మరో మైలురాయి

- ఆరు నెలల్లో 100 ట్యూబెక్టమీ శస్త్ర చికిత్సలు



**చర్ల, ఏప్రిల్ 30: (ప్రజా జ్యోతి):** చర్ల మండల పరిసర ప్రాంతాలకు వైద్య సేవల్లో కీలకంగా నిలుస్తున్న చర్ల ప్రభుత్వ ఆసుపత్రి గత ఆరు నెలల్లో 100 ట్యూబెక్టమీ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి మరో మైలురాయిని సాధించింది. దీంతో స్థానిక గిరిజనులకు ఈ ఆసుపత్రి వరంగా మారింది.గతంలో చర్ల ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ లేకపోవడంతో ట్యూబెక్టమీ వంటి శస్త్రచికిత్సల కోసం రోగులు 56 కిలోమీటర్ల దూరంలోని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చేది. దీంతో రోగులపై ఆర్థిక భారం, శారీరక ఇబ్బందులు ఎక్కువగా ఉండేవి. ప్రస్తుతం సిజేరియన్ వంటి ప్రధాన శస్త్రచికిత్సలతో పాటు అత్యాధునిక టిఫా స్కానింగ్ సేవలు కూడా అందుబాటులోకి రావడం విశేషం.భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు సూచన మేరకు అప్పటి జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ ప్రత్యేక దృష్టి సారించి ఆరు నెలల క్రితం చర్ల ఆసుపత్రిలో నూతన ఆపరేషన్ థియేటర్‌ను ఏర్పాటు చేసి అవసరమైన పరికరాలు సమకూర్చారు. అలాగే మాతృ సేవలకు అవసరమైన ప్రసూతి, పిల్లల, మత్తు వైద్య నిపుణులను నియమించారు. దీంతో స్థానికంగా అన్ని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చి గిరిజన ప్రాంతాల ప్రజలకు పెద్ద ఊరట లభించింది.

### ››› జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి...

ప్రస్తుతం జిల్లా కలెక్టర్ అంకిత్ చర్ల ఆసుపత్రిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇటీవలే ఒక రేడియాలజిస్ట్ వైద్య నిపుణురాలిని నియమించారు. అలాగే అత్యవసర సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండేలా ముగ్గురు ఎంబీబీఎస్ వైద్యులు, ముగ్గురు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.

### ››› విస్తృత సేవల దిశగా కృషి డీసీహెచ్‌ఎస్ డా. రవి బాబు...

డీసీహెచ్ఎస్ డా. రవి బాబు మాటడుతూ జిల్లా కలెక్టర్ నేతృత్వంలో భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు మద్దతుతో మరింత విస్తృత వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా 100 ట్యూబెక్టమీ శస్త్రచికిత్సల మైలురాయి సాధించినందుకు చర్ల ఆసుపత్రి వైద్య బృందం డా. కె. శ్రావణి, డా. కె. శివ రామకృష్ణ ప్రసాద్ ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని అభినందించారు. అలాగే అవసరమైన మద్దతు అందించిన జిల్లా కలెక్టర్ అంకిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఓపీ గదుల ఏర్పాటు, పరికరాల మంజూరు చేసిన ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపారు. చర్లలో నిర్మాణంలో ఉన్న 30 పడకల నూతన భవనం పూర్తయిన తర్వాత మరింత మెరుగైన వైద్య సేవలు అందించగలమని పేర్కొన్నారు.

### ››› స్థానిక ప్రజల హర్షం...

చర్ల ఆసుపత్రిలో అందుతున్న సేవల పట్ల పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రతి చిన్న అవసరానికీ భద్రాచలం వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ అవసరం లేకపోవడం సంతోషకరమని తెలిపా రు. ముఖ్యంగా గర్భిణి మహిళలకు చర్ల ఆసుపత్రి ఎంతో అనుకూలంగా మా రిందని, దీంతో ఆర్థిక భారం మాత్రమే కాకుండా ప్రయాణ ఇబ్బందులు కూ డా గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు.

## దివ్యాంగులకు అండగా రామాంజనేయులు





**చర్ల, ఏప్రిల్ 30: (ప్రజా జ్యోతి ):** చర్ల రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .రామాంజనేయులు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.జన్మదినాన్ని కేవలం వేడుకలా కాకుండా సేవా దినోత్సవంగా మార్చుకుని కొత్తపల్లి రామాంజనేయులు పలువురు దివ్యాంగులను ఘనంగా సత్కరించారు.దివ్యాంగులకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అందజేసి, తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ సమాజంలో సేవా భావంతో ముందుకు వస్తున్న వ్యక్తులు అందరికీ ఆదర్శంగా నిలుస్తారని ఎమ్మెల్యే కొనియాడారు. రామాంజనేయులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలవడమే తన జీవిత ధ్యేయమని రామాంజనేయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రామాంజనేయులు మిత్రులు చీమల మర్రి మురళి, పోలిన లంక రాజు, ముమ్మినేని అరవింద్, బ్రహ్మానంద రెడ్డి, కాకి అనిల్, పంజా రాజు, తోటమల్ల రవి, సుధాకర్ పాల్గొన్నారు.

## శ్రీశ్రీ జయంతి వేడుకలు




**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 30, ప్రజజ్యోతి** భద్రాచలంలో టిఎన్జీవోస్ డివిజన్ అద్యక్షులు డెక్క నరసింహారావు, కార్యదర్శి గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో శ్రీరంగం శ్రీనివాస్ (శ్రీశ్రీ) 116వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారు గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి, విప్లవ రచయిత మహాకవి శ్రీరంగం శ్రీనివాస్ అని, ఆరోజుల్లో ఒక సామాన్య మానవుడికి సైతం అర్థమయ్యే రీతిలో తనదైన శైలిలో తన కవితల్ని ప్రజల్లోనికి చొచ్చుకుపోయి, తద్వారా స్వాతంత్ర పోరాటానికి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సిద్ధించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడే కవితల్ని రచించిన శ్రీశ్రీ సుపరిచితుడన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు లింగమూర్తి, బ్రహ్మారావు, అంజిబాబు, ప్రమోద్ శ్రీనివాస్, వెంకటేష్, అన్వర్ సతీష్ పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాలలో మే 03 న టీఎస్ ఎప్ సెట్ మోడల్ పరీక్ష

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 30, ప్రజజ్యోతి.** భద్రాచలంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల్లో మే 3న టీఎస్ ఎప్ సెట్ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు తెలిపారు. భద్రాచలంతో పాటు పరిసర ప్రాంత విద్యార్థుల కోసం ఈ ఆదివారం మోడల్ ఎప్ సెట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ మోడల్ ఎప్ సెట్ పరీక్షలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలకు చెందిన 8374324410, 9866810122, 9666288170 నెంబర్ల ద్వారా సంప్రదించి కావలసిన సమాచారాన్ని తెలుసుకోవచ్చునని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థుల కోసం లిటిల్ ఫ్లవర్స్ విద్య సంస్థ నిర్వహిస్తున్న ఈ మోడల్ ఎప్ సెట్ పరీక్షలో పాల్గొని విద్యార్థులు తమ అనుభవంతో పాటు ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని మాగంటి రమేష్ బాబు కోరారు పరీక్షలో పాల్గొనే విద్యార్థులు ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కోరారు.

# నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహణ





**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 30,(ప్రజా జ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హత కలిగిన జర్నలిస్టులకు పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జారీ ప్రక్రియను కచ్చితంగా అమలు చేయాలని, ముఖ్యంగా జి.ఓ. నెం. 252లో పేర్కొన్న నియమ నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. అక్రిడిటేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా, నిజాయితీతో పరిశీలన చేపట్టి అర్హులైన వారికి మాత్రమే కార్డులు జారీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధుల సేవలను గౌరవిస్తూ, వారికి అవసరమైన సౌకర్యాలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

- ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కిషోర్ కుమార్



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 30, ప్రజజ్యోతి** ఉపాధ్యాయ వృత్తి అనేది సంఘంలో ఎంతో పవిత్రమైందని, విద్యార్థినీ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉంటుందని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కిషోర్ కుమార్ అన్నారు. భద్రాచలంలో గురువారం బీఈడీ కళాశాలలో ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినిలకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రెండు సంవత్సరాలు ఎంతో శ్రమతో ఉపాధ్యాయ శిక్షణ తీసుకున్న విద్యార్థినిలు తప్పనిసరిగా ఉపాధ్యాయ ఉద్యోగాలు సంపాదించి గిరిజన పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఉద్యోగాలు చేసుకుంటూ కూడా పై చదువులు చదివి అత్యున్నతమైన ఉద్యోగాలు సంపాదించవచ్చని అందుకు తప్పనిసరిగా విద్యార్థినిలు ఇప్పటి నుండే మనసులో ఒక గోల్ ఎంచుకొని పై చదువులు చదవడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు మొక్కలు పంపిణీ చేసి మీ గుర్తుగా ఈ కళాశాలలో నాటి వాటి సంరక్షణ బాధ్యత చూడాలని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది విద్యార్థినీలకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, ఫ్యాకల్టీలు కోదండరాం, ధనలక్ష్మి, రాం బాబు, ప్రవీణ, శ్రీనివాస్, ఉపేందర్, ఫరహీణ, హనుమంతరావు, అరుణ, కిషోర్ పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలుపుకుంటున్న పెండేల బ్రదర్స్

- ఎన్నికల సమయంలో మేనిఫెస్టో ను అమలు చేస్తున్న వైనం
- నేడు మరొక పేదింటి ఆడబిడ్డ పెళ్లి ఖర్చులకు రూ. 5వేలు అందజేత





**ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:** గత మున్సిపల్ ఎన్నికల్లో 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పెండేల రాజు పోటీ చేసిన క్రమంలో శ్రీహరివాసం రియల్ ఎస్టేట్ చైర్మన్ పెండేల హరికృష్ణ మేనిఫెస్టోను విడుదల చేశారు. 17వ వార్డులో ఏంటి ఆడబిడ్డ పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ. 5 వేలు, పేదింటి గర్భిణీ స్త్రీల డెలివరీ ఖర్చుల నిమిత్తం రూ. 5 వేలు, పేదలు ఎవరైనా చనిపోతే వారి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు ఇస్తామని పేర్కొన్నారు. ఇచ్చిన మాట మేరకు గురువారం 17వ వార్డుకు చెందిన పేదింటి కుటుంబానికి చెందిన కేసరి రాములు (లేటు) –ఎల్లమ్మ దంపతులు కుమార్తె వివాహం జరిగి సుమారుగా నెల రోజులు కావస్తున్నందున అప్పుడు అందుబాటులో లేకపోవడంతో కేసరి శైలజ నూతన దంపతులను వైస్ చైర్మన్ పెండేల రాజు, శ్రీహరి వాసం రియల్ ఎస్టేట్ చైర్మన్ పెండేల హరికృష్ణ ల నివాసానికి పిలిచి చీర, టవల్ కప్పి వారికి రూ. 5వేలు అందజేయడం జరిగింది. మున్సిపల్ ఎన్నికల సమయంలో తాము ప్రకటించిన మేనిఫెస్టోను తప్పనిసరిగా అమలు చేస్తామని పెండేల బ్రదర్స్ స్పష్టం చేస్తున్నారు. గతంలో కొందరికి రూ. 5వేలు ఇచ్చామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేస్తున్న పెండేల బ్రదర్స్ ను వార్డు ప్రజలు అభినందిస్తున్నారు.

## దంతేలతండాలో ఘనంగా బోనాల వేడుకలు



**టేకులపల్లి, ఏప్రిల్30,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని దంతేలతండా గ్రామంలో మూడు రోజులుగా బొడ్రాయి,గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు.చివరి రోజు గురువారం ఘనంగా గ్రామ దేవతలకు గ్రామస్తులు బోనాల వేడుక నిర్వహించారు.పూజారి శ్రీరంగం అజయ్ సాయి చక్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ బోనాల వేడుకలు గ్రామ మహిళలు బోనాలతో సాంప్రదాయ నృత్యాలతో వెళ్లి గ్రామదేవతలకు బోనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ షిర్డీసాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజలు

- అభిషేకాలు, అన్నదానాలలో భారీగా పాల్గొన్న భక్తులు



**అశ్వారావుపేట, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** మండలం లోని షిర్డీ సాయిబాబా మందిరాలలో గురువారం పురస్కరించుకొని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వినాయకపురం గ్రామంలో ఉన్న షిర్డీ సాయిబాబా మందిరంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావుపేటలోని జంగారెడ్డిగూడెంరోడ్డులో ఉన్న శ్రీ జ్ఞానసాయి మందిరంలో కొలువుదీరిన సాయినాథునికి మందిర అర్చకులు శుభం దీక్షిత్ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు బాబా మేలుకొలుపుతో ప్రారంభమైన పూజలు 5 గంటల 15 నిమిషాలకు కాకడహారతి 6 గంటలకు బాబాకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో అలంకరించారు.ప్రత్యేకపూజలు, అష్టోత్తరం జరిపి భక్తులకు దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్నహారతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7 గంటలకు పల్లకి సేవచేసి, 8:30గంటలకు బాబాపవళింపు సేవను (శేజ్ హారతి) కొనసాగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవ సమితి సభ్యులు, పంబిహరిబాబు, ముళ్ళపూడి సూరిబాబు, విమలశ్రీదేవి,రమాదేవి, పృథ్వి , లక్కిరెడ్డి కృష్ణారెడ్డి,గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు మూగజీవి బలి



**టేకులపల్లి,ఏప్రిల్30, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం పరిధిలోని మద్రాస్ తండ పంచాయతి కొండంగుల బోడు గ్రామానికి చెందిన జరుపుల రాంజీ కు చెందిన ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కి గురైగురువారం మృతి చెందిన ఘటన మండలం చోటు చేసుకున్నది. ఉమ్లా పొలంలో ఉన్నాట్రాన్స్ఫార్మర్ తీగలకు తగిలి అక్కడిక్కడే ప్రాణాలు విడిచింది. కాయాకష్టంలో తోడుండే ఆవు చనిపోవడంతో రైతు కన్నీరు మున్నీరై విలపించారు. ప్రభుత్వం ఆవును కోల్పోయిన రైతుకు సాయం చేయాలని గ్రామస్తులు వేడుకున్నారు.

## మే 5న 'ఒక్క రోజు నిరాహార దీక్ష'

- టీజీఈజేఏసీ

**టేకులపల్లి,ఏప్రిల్30,ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ మే 5న కలెక్టర్ ధర్నా చౌక్ వద్ద 'ఒక్క రోజు నిరాహార దీక్ష' చేపట్టనున్నట్టు టీజీఈజేఏసీ టేకులపల్లి మండలశాఖ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసీ నాయకులు మాట్లాడుతు పిఆర్సి,సీపిఎస్ రద్దు,కాంగ్రెస్ పార్టీ తన మనిఫాస్టోలా ప్రకటించిన విధంగా సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ ను ప్రకటించాలి. ఎన్పీఎస్ కు చెల్లించవలసిన సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల యజమాని వాటాను చెల్లించకపోవడం వలన చనిపోయిన సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు కుటుంబ పెన్షన్ చెల్లింపులు నిలిచిపోయింది.రిటైర్డ్ అయినా సీపీఎస్ ఉద్యోగులకు రావలసిన సొమ్ము ఆగిపోయింది వాటిని వెంటనే ఎన్పీఎస్ ట్రస్ట్ కు చెల్లించాలి.ఈ కార్యక్రమంలో సీపీఎస్ మండల బాధ్యాయులు నాగునాయక్,రమణ,బాలాజీ, పుల్సింగ్,హాతీరామ్,రమేష్,వీరన్న పాల్గొన్నారు.

